ABN ఆంధ్రజ్యోతి

# హైదరాబాద్ మెట్రోకు యూరోపియన్ వ్లాగర్ ఫిదా



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైలు సేవలకు యూరోపియన్ వ్లాగర్ ఫిదా అయ్యారు. మిస్టర్ ఎబ్రాడ్ యూరోపియన్ వ్లాగర్. ఇటీవలే ఆయన హైదరాబాద్ మెట్రోలో ప్రయాణం చేశాడు. అత్యాధునిక రవాణా సౌకర్యంపై వ్లాగ్ చేసేందుకు ప్యారడైజ్ నుంచి లక్డీకాపూల్ వరకు ప్రయాణించిన వ్లాగర్ మంచి అనుభవాన్ని ఎదుర్కొన్నారు. మెట్రో ప్రయాణంలో భాగంగా అత్యాధునిక నిర్మాణ సౌకర్యాలు, నిర్వహణ విధానాలను ప్రత్యేకంగా పరిశీలించారు. లండన్‌లో ఉన్నట్లుగా సైన్‌బోర్డులు ఉండడం వల్ల ప్రయాణికులు సులభంగా తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు, వేగంగా టిక్కెట్‌ల కొనుగోలు వంటివి గుర్తించారు. తన ప్రయాణంలో హైదరాబాద్ మెట్రో మంచి అనుభూతిని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.